# డాక్టర్ మాసాని సుకుమార్‌కు వర్ధన్నపేటలో ఘన సన్మానం

## వర్గీకరణ ఉద్యమ ఫలితం.. వైద్య విద్యలో మాదిగ బిడ్డ ప్రథమం!

### ఎండీ జనరల్ మెడిసిన్‌లో మొదటి ర్యాంకు సాధించిన డాక్టర్ మాసాని సుకుమార్

### వర్ధన్నపేటలో తల్లిదండ్రులతో సహా ఘన సన్మానం.. విద్యతోనే సామాజిక ప్రగతి - బిర్రు మహేందర్ మాదిగ





**వర్ధన్నపేట/అక్టోబర్ 27(జర్నలిస్ట్ వార్త);** సామాజిక న్యాయం కోసం సాగిన పోరాటాలు విద్యా రంగంలోనూ కొత్త అవకాశాలకు బాటలు వేస్తున్నాయని ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. ఎండీ జనరల్ మెడిసిన్‌లో మొదటి ర్యాంకు సాధించిన వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన డాక్టర్ మాసాని సుకుమార్ విజయం అభినందనీయమని పేర్కొన్నారు. వర్ధన్నపేటలోని ఎంఎంఆర్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ వర్ధన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 33 ఏళ్లపాటు సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఫలితంగా సాధించిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సంతోషకరమని మహేందర్ మాదిగ అన్నారు. విద్య ద్వారానే సమాజంలో గౌరవం, ఆత్మగౌరవం, అభివృద్ధి సాధ్యమవుతాయని పేర్కొన్నారు. డాక్టర్ సుకుమార్ సాధించిన విజయం మాదిగ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

ప్రజా వైద్యుడు డాక్టర్ సీనపెల్లి విజయ్ మాదిగ మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాల్లో మాదిగ బిడ్డలు సాధిస్తున్న విజయాలు సమాజానికి గర్వ కారణమన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులు ఉన్నత చదువుల వైపు అడుగులు వేస్తారని పేర్కొన్నారు.

ఎంఎస్పీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ముత్యాల మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మాసాని సుకుమార్‌తో పాటు ఆయన తల్లిదండ్రులు మాసాని గోపాల్ మాదిగ, లక్ష్మీ మాదిగలను నాయకులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు గోలి సుధాకర్ మాదిగ, మండల ఇన్‌చార్జి జిల్లా ధర్మయ్య



మాదిగ, మండల అధ్యక్షుడు చాడ కరుణాకర్ మాదిగ, మాజీ మండల అధికార ప్రతినిధి బిర్రు బిక్షపతి మాదిగ, మండల అధికార ప్రతినిధి శీనపల్లి రాజు మాదిగ, నాయకులు బిర్రు రవీందర్ మాదిగ, చంద్రమౌళి మాదిగ, బాబు మాదిగ, ముత్యాల నులేందర్ మాదిగతో పాటు ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



















